# బాలుడు-తోడేలు

ఒక గ్రామంలో అల్లరిగా తిరిగే బాలుడు, తన తండ్రితో నివసిస్తుండేవాడు. తండ్రికి వయస్సు పెరిగి ముసలితనం రావడం వలన గొర్రెల మందను మేపడం కష్టంగా ఉందని, వాటిని మేపడనానికి తన కొడుకును ప్రతీరోజు వెంట తీసుకొని వెళ్ళేవాడు. కానీ ఆ బాలునికి గొర్రెల మందతో వెళ్లడం ఇష్టంగా ఉండేది కాదు.

అతను గొర్రెల మందను పట్టించుకోకుండా, ఆటపాటలతో గడిపేవాడు. ఒక రోజు అతను  అందరిని సరదాగా ఆట పట్టించాలని అనుకున్నాడు. తోడేలు, తోడేలు అని గట్టిగా అరిచాడు. వెంటనే గ్రామంలోని వారు తోడేలును తరమడానికి బండలను పట్టుకొని వచ్చారు.

వారు ఎంత వెతికినా అక్కడ తోడేలు కనబడలేదు. తమ కాలాన్ని వృధా చేశాడాని కోపంతో వారిలో వారే బాలుని చేష్టలకు తిట్టుకొని వెళ్లారు. మళ్ళీ మరుసటి రోజు ఆ బాలుడు అదే విధంగా తోడేలు తోడేలు అని ఆటపట్టించగా అందరూ వచ్చారు. తోడేలు లేదు ఏమి లేదు.

ఆ బాలుడు వారిని చూసి నవ్వుకోసాగాడు.ఈ సారి గ్రామంలోని వారు చాలా కోపంతో వెళ్లారు. మూడవ రోజు ఆ బాలుడు ఒక చిన్న కొండపైకి వెళ్ళాడు.అక్కడ తోడేలు ఎదురైంది. అది తన గొర్రెల మందపై దాడి చేసింది. వెంటనే ఆ బాలుడు తోడేలు తోడేలు అని ఎంత అరిచినా ఎవరు కూడా సహాయం చేయడానికి అక్కడికి రాలేరు.

గ్రామంలోని వారు ఆ బాలుడు సరదాగా ఆటపట్టిస్తున్నాడు  అని అనుకోని ఎవరు అతని మాటలను పట్టించుకోలేదు. తన పరిహాసానికి మూలంగా చాలా గొర్రెలను కోల్పోయానని అనుకున్నాడు.

## కథలోని నీతి:-

ఎప్పుడూ కూడా పెద్దవారితో పరిహాసం ఆడకూడదు.

www.msbadi.com

LIVEWORKSHEETS